
రథంగుట్ట వద్ద హరితదినోత్సవంలో మొక్కను నాటుతున్న ప్రభుత్వ విప్ రేగా


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే వనమా, కలెక్టర్ అనుదీప్, ఐటీడీఏ పీవో గౌతమ్, డీఎఫ్‌వో రంజిత్ నాయక్


సత్తుపల్లి రూరల్:బెటాలియన్ ఆవరణలో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే సండ్ర


హరిత దినోత్సంలో భాగంగా నాయకన్‌గూడెంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కందాళ


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే రాములునాయక్


అన్నపురెడ్డిపల్లి:మొక్కలు నాటుతున్న జడ్పీటీసీ


రామవరం:మొక్కలు నాటుతున్న డైరెక్టర్


చర్ల:కొయ్యూరు పల్లెప్రకృతివనంలో...


మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

# పచ్చని పండుగ

## హరితహారం వల్లనే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారింది

**హరితోత్సవంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్‌కుమార్**

**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సంబురంగా కార్యక్రమం**

**వెలుగుమట్ల పార్కులో మొక్కలు నాటిన మంత్రి పువ్వాడ**

**నియోజకవర్గాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కలెక్టర్లు**

ఖమ్మం, జూన్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సీఎం కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమం వల్లనే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారిందని, పచ్చలహారాన్ని తలపిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. భూభాగంలో 33 శాతం పచ్చదనం ఉండాలనే లక్ష్యంతోనే బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. దశాబ్ది వేడుకల్లో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సోమవారం హరితోత్సవాన్ని పండుగలా నిర్వహించారు. గడిచిన తొమ్మిదేళ్లుగా గ్రామాల్లో నాటిన మొక్కల గురించి, తద్వార చేకూరిన పచ్చదన ప్రయోజనాల గురించి ప్రజలు నెమరవేసుకున్నారు. సీఎం కేసీఆర్ పిలుపులో జిల్లా ప్రజలు కూడా భాగస్వాములై మరోమారు జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో మొక్కలు నాటారు. ఖమ్మం వెలుగుమట్ల పార్కు, ఎన్ఎస్‌పీ కెనాల్ వాక్‌వేపై ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ, కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణుతో కలిసి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హరితహారం కార్యక్రమం వల్లనే నేడు తెలంగాణలో పుడమి పులకిస్తోందని అన్నారు. నాటిన ప్రతి మొక్కకూ కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, డీఎఫ్‌వో సిద్ధార్థ విక్రమ్‌సింగ్ పాల్గొన్నారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి గంగారంలోని 15వ బెటాలియన్‌లో జరిగిన హరితోత్సవంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కూసుమంచి మండలం నాయకన్‌గూడెం, ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, కలెక్టర్ వీపీ గౌతమ్, ముదిగొండ మండలం కిష్టాపురంలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, చింతకాని మండలం లచ్చగూడెంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, కొణిజర్ల మండల కేంద్రంలో వైరా ఎమ్మెల్యే రాములునాయక్, భద్రాద్రి జిల్లా పాల్వంచ మండలం జగన్నాథపురంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్, మణుగూరు మండలం రథంగుట్టతలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తదితరులు ఫారెస్టు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. భద్రాచలం పట్టణం అభయాంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన హరితోత్సవంలో దేవస్థానం అధికారులు, పాలకమండలి బాధ్యులు కూడా మొక్కలు నాటారు.


భద్రాచలం :మొక్క నాటుతున్న ప్రత్యేక అధికారి


మొక్కలు నాటిన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు


మధిర రూరల్: మొక్క నాటుతున్న జడ్పీ చైర్మన్ లింగాల


ఆళ్లపల్లిలో మొక్కలు నాటుతున్న అటవీశాఖ అధికారులు


పాల్వంచలో కేటీపీఎస్ సీఈలు వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావు, డీఎస్పీ వెంకటేష్ అధికారులు


పర్ణశాల:అంజుబాకలో మొక్కలు నాటుతున్నదృశ్యం


కూసుమంచి రూరల్: గైగొళ్లపల్లిలో...


చండ్రుగొండ: మొక్కలు నాటుతున్న ప్రజాప్రతినిధులు,అధికారులు


దుమ్ముగూడెం: మొక్కలు నాటుతున్న ఎంపీడీవో


టేకులపల్లి: మొక్కలు నాటుతున్న ఎంపీపీ భూక్య రాధ


అశ్వారావుపేట టౌన్: మొక్కలు నాటుతున్న ఎంపీపీ